**శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ**

# రాష్ట్ర రైతాంగానికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు

**19-03-2026 నుండి 25-03-2026**

**గడిచిన రెండు రోజుల వాతావరణం:**

- గత 2 రోజులు రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం పొడిగా ఉంది. గరిష్ట ఉష్ణోగ్రతలు 31°C - 37°C మధ్య, కనిష్ట ఉష్ణోగ్రతలు 21°C - 22°C మధ్య నమోదయ్యాయి.

**రాబోయే ఐదు రోజుల వాతావరణ సూచన:**

- **గరిష్ట పగటి ఉష్ణోగ్రత: 31°C – 36°C**
- **కనిష్ట ఉష్ణోగ్రత: 20°C – 26°C**
- ప్రస్తుతం ఉన్న వేడి పగళ్లు, చల్లని రాత్రులు మరియు పొడి వాతావరణం కూరగాయల పంటల పెరుగుదలకు అనుకూలంగా ఉంటాయి. అయితే, ఇదే వాతావరణం రసం పీల్చే పురుగుల వృద్ధికి మరియు తొందరగా వ్యాధులు రావడానికి (ముఖ్యంగా నీటి పారుదల ఉన్నచోట) దోహదపడుతుంది.

**వాతావరణ ఆధారిత కూరగాయల సాగు సూచనలు**

**సాధారణ యాజమాన్యం**

- ముందస్తు రుతు పవన తుఫానులు: మార్చి మధ్యలో వచ్చే ఉరుములతో కూడిన వర్షాలు లేదా ఈదురు గాలుల పట్ల అప్రమత్తంగా ఉండాలి. పంటలను గాలి లేదా వడగండ్ల వాన నుండి రక్షించుకోవాలి.
- షేడ్ నెట్ (Shade Net): నారు మళ్లు మరియు సున్నితమైన పంటలను ఎండ తాకిడి నుండి రక్షించడానికి 50% షేడ్ నెట్లను ఉపయోగించండి.
- నీటి యాజమాన్యం: నేలలో తేమను కాపాడటానికి తక్కువ మోతాదులో తరచుగా నీరు అందించాలి (ముఖ్యంగా ఆకుకూరలకు) ఆవిరిని తగ్గించడానికి తెల్లవారుజామున లేదా సాయంత్రం వేళల్లో నీరుపెట్టాలి. నీటి పొదుపు కోసం బిందు సేద్యం (Drip irrigation) పాటించండి.
- నేల యాజమాన్యం: నేలద్వారా వ్యాపించే తెగుళ్లు మరియు పురుగులను నాశనం చేయడానికి లోతు దుక్కులు దున్నాలి.
- మల్చింగ్ (Mulching): తేమను కాపాడటానికి ఎండిన ఆకులు, గడ్డి లేదా ప్లాస్టిక్ మల్చింగ్ వాడండి. ఇది కలుపును కూడా నివారిస్తుంది.

- నీటి నిల్వ నివారణ: వేరు కుళ్లు వ్యాధులు రాకుండా పొలంలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి.
- అంతరకృషి: పంటల్లో కలుపు తీయడం మరియు మొదళ్లకు మట్టిని ఎగదోయడం వంటి పనులు చేపట్టాలి.
- రక్షణ పంట: ఉష్ణోగ్రత, గాలి మరియు పురుగుల నుండి రక్షించడానికి ప్రతి 5 వరుసల కూరగాయల పంటల చుట్టూ సరిహద్దు పంటగా 'మొక్కజొన్న'ను సాగుచేయాలి.

**పురుగులు మరియు తెగుళ్ల నివారణ**

- పేను బంక (టొమాటో, వంగ, మిర్చి, చిక్కుడు, పందిరి  పంటలు మరియు ఆకుకూరలు): ఫిప్రోనిల్ 5% SC (2 మి.లీ/లీటర్) లేదా ఇమిడాక్లోప్రిడ్ (0.3 మి.లీ/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- తెల్లదోమ (టొమాటో, బెండ, మిర్చి): ఎకరానికి 20 పసుపురంగు జిగురు అట్టలను ఏర్పాటు చేయాలి. ఇమిడాక్లోప్రిడ్ (0.3 మి.లీ/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- కాయతొలిచే పురుగు (వంగ, టొమాటో): ఫ్లూబెండమైడ్ + థయాక్లోప్రిడ్ (0.5 మి.లీ/లీటర్) లేదా ఎమామెక్టిన్బెంజోయేట్ + ఫిప్రోనిల్ (1.2 మి.లీ/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- నల్ల తామర పురుగులు (మిర్చి, వంగ): ఎకరానికి 20 నీలం మరియు 20 పసుపురంగు జిగురు అట్టలను అమర్చాలి. బవేరియా బాసియానా (5 గ్రా/లీటర్) లేదా స్పినెటోరమ్ (1.0 మి.లీ/లీటర్) పిచికారీ చేయాలి.
- పాము పోడా (టొమాటో, వంగ, పుచ్చకాయ, కర్బూజ, కాకర, సొర మరియు బీరకాయ): స్పినోసాడ్ 45 SC (0.3 మి.లీ/లీటర్) లేదా ఎమామెక్టిన్బెంజోయేట్ 5 SG (0.4 గ్రా/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- తుప్పు తెగులు (చిక్కుడు జాతి పంటలు): హెక్సాకోనజోల్ 5 EC (1 మి.లీ/లీటర్) లేదా టెబుకోనజోల్ 25 EC (1 మి.లీ/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- మొజాయిక్ వైరస్  (బెండ, దోస మరియు పందిరి పంటలు): ఈ వైరస్‌ను వ్యాప్తి చేసే పురుగుల నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 17.8 SL (0.3 మి.లీ/లీటర్) లేదా ఎసిటామిప్రిడ్ 20 SP (0.3 గ్రా/లీటర్) లేదా డైమెథోయేట్ 30 EC (1 మి.లీ/లీటర్) నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- **బంగాళదుంప** - మార్కెట్‌కు పంపే ముందు గడ్డలను గ్రేడింగ్ చేయండి (రకాలుగా విభజించడం); పాడైపోయిన లేదా దెబ్బతిన్న గడ్డలను ఏరివేసి చల్లని ప్రదేశంలో భద్రపరచండి.

- **మిర్చి** - పూర్తిగా ఎర్రగా పండిన దశలో మాత్రమే కోత చేయాలి – మంచి రంగు, నాణ్యత మరియు ఎక్కువ డ్రై రికవరీ కోసం కోతకు ముందు 7–10 రోజులు నీరు పెట్టడం ఆపాలి – కాయలలో పొడి పదార్థం పెరిగి ఎండబెట్టడం సులభమవుతుంది. పై కోత చేసిన కాయలను రోగ గస్త్ర కాయల నుండి వేరు చేసి టార్పాలిన్ షీట్ లేదా సిమెంట్ ప్లాట్ ఫాం పై 8–10% తేమ వచ్చే వరకు ఎండబెట్టాలి.

పండ్లు

- **మామిడి:** ఈ దశలో (నిమ్మకాయ పరిమాణం), క్రమం తప్పకుండా నీరు పెట్టాలి. నిమ్మకాయ దశలో కాయలు ఉన్నతోటలకు, లీటరు నీటికి 13-0-45 (మల్టీ-కె) @ 10 గ్రాములు+ 0-52-34 @ 10 గ్రాములు మరియు బోరాన్ @ 1.25 గ్రా+జింక్ @ 1 గ్రా+మెగ్నీషియం @ 2 గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తామర పురుగులు నివారించడానికి బుప్రోఫెజిన్ @ 1.25 మి.లీ / లీటరు నీటికి లేదా ఫిప్రోనిల్ @ 2 మి.లీ/ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. . ఎకరానికి 10 అట్టలు చొప్పున నీలిరంగు జిగురుఅట్టలు ఏర్పాటు చేయండి. తెగుళ్ళు బారిన పడకుండా మరియు అకాల వర్షాల నుండి కాపాడడానికి గుడ్డుపరిమాణంలో ఉన్నకాయలకు పండ్లరక్షణ సంచులు తొడగాలి. కాడకు నుండి 2-3 సె.మీ. పైన ఈ సంచులను కట్టాలి.
- **నిమ్మ మరియు బత్తాయి:** నిమ్మ మరియు బత్తాయిలో వారానికి ఒకసారి నీరుఇవ్వడం ద్వార నేలలో తేమను కాపాడుకోవాలి. నిమ్మ మరియు బత్తాయిలో కాయ పెరుగుదల కోసం లీటరు నీటికి 10 గ్రాముల పొటాషియం నైట్రేట్‌ను కలిపి పిచికారీ చేయాలి. బత్తాయిలో మంగు (Mangu) లేదా నల్లి (Mite) ఆశించినట్లు గమనిస్తే, లీటరు నీటికి 3 గ్రాముల గంధకము పొడి లేదా ప్రొపార్గైట్ @ 2.0 మి.లీ/లీ నీటికి కలిపి పిచికారీ చేయాలి
- **నేరేడు (Jamun)**
  - చెట్లు పూత పూయడానికి, మొగ్గలు రావడానికి మరియు కాయలు అభివృద్ధి చెందడానికి ఫిబ్రవరి నుండి మార్చి వరకు నీటి తడులు ఇవ్వడం నిలిపివేయాలి
  - చెట్టు మొదళ్లలో మల్చింగ్ (ఎండు గడ్డి లేదా ఆకులతో కప్పడం) చేయాలి. దీనివల్ల నేలలో ఉన్న తేమ ఆవిరి కాకుండా నిల్వ ఉంటుంది.
- **రేగు (Ber)** - పాతబడిన మరియు కాయలు కాయని కొమ్మలను (Annual Pruning) తొలగించాలి. కత్తిరింపులు చేయడం వల్ల వ్యాధులు తగ్గుతాయి మరియు పండ్ల నాణ్యత పెరుగుతుంది.
- **వాక్కాయ (Karonda)** - మార్చి నెలలో ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున, కొత్తగా నాటిన మొక్కలకు మరియు పూత దశలో ఉన్న చెట్లకు క్రమం తప్పకుండా నీటి తడులు అందించాలి.

ద్రాక్ష

- కోత : పెరుగుతున్న ఉష్ణోగ్రతల వల్ల నాణ్యత తగ్గకుండా ఉండటానికి, టేబుల్ద్రాక్ష కోతను మార్చి చివరి నాటికి పూర్తి చేయాలి.
- నీటియాజమాన్యం: ఒకవేళఉష్ణోగ్రత 37°C కంటే ఎక్కువగా ఉంటే, తక్కువ మోతాదులో బిందుసేద్యం (ఎకరానికిరోజుకు 10,000–13,000 లీటర్లు) అందించాలి.
- నాణ్యత: చక్కెర శాతం పెరగడానికి మరియు కాయలు పగలకుండా ఉండటానికి నీటిలభ్యతను తగ్గించాలి.
- తేమ నియంత్రణ: నేలలో వప్సా (Wapsa – తగినంత తేమ మరియు గాలి ఉండేస్థితి) ఉండేలా చూసుకోవాలి; నీరు నిల్వ ఉండకుండా (flooding) జాగ్రత్త వహించాలి.

పురుగులు మరియు తెగుళ్లనివారణ :

- **రసం పీల్చే పురుగులు (తామర పురుగులు మరియు పేనుబంక):**
  - స్పినోసాడ్ 45 SC (Spinosad 45 SC): తామర పురుగుల సమర్థవంతమైన నివారణకు 0.3 మి.లీ. ఒక లీటర్నీటికి కలిపి పిచికారీ చేయాలి.
  - ఎమామెక్టిన్బెంజోయేట్ 5 SG (Emamectin Benzoate 5 SG): ఇది అంతర వాహిక (systemic) పద్ధతిలో పనిచేస్తుంది. దీనిని లీటరు నీటికి 0.4 గ్రాములు కలిపి వాడాలి.
- **డౌనీమిల్డ్యూ (Downy Mildew) మరియుతుప్పుతెగులు (Rust):**
  - ప్రోపినెబ్ 70% WP (Propineb 70% WP): తెగుళ్ల నుండి రక్షణకు ఎకరానికి 600 గ్రాముల చొప్పున వాడాలని సిఫార్సుచేయబడింది.
  - థియోఫానేట్మిథైల్ 70% WP (Thiophanate Methyl 70% WP): ఇది సమగ్ర రక్షణ కల్పించే అంతరవాహిక శిలీంద్ర సంహారిణిగా పనిచేస్తుంది.

**ఔషధ మరియు సుగంధమొక్కలు**

- అలొవెరా - అవసరాన్నిబట్టి నీటిపారుదల కొనసాగించి, ఎండిపోయిన లేదా రోగగ్రస్త ఆకులను తొలగించాలి; కీటకాలను పరిశీలిస్తూ సమయానుకూలంగా మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- అశ్వగంధ - పొలం లేఅవుట్సిద్ధంచేసి విత్తనాలను విత్తాలి. విత్తే ముందు విత్తనాలను థైరమ్ (Thiram) లేదా డైథేన్-45 (Dithane-45) మందులతో **3 గ్రా/కిలో విత్తనం** మోతాదులో శుద్ధిచేయాలి. ఇలా చేయడం వల్ల విత్తనాల ద్వారా వచ్చేవ్యాధుల నుండి మొక్కలు రక్షించబడతాయి.
- లెమన్‌గ్రాస్ - పంట సరైన దశలో సాయంత్రం సమయంలో కోయాలి. కోసిన తర్వాత గడ్డిని నీడలో **1–2 రోజులు** ఎండబెట్టాలి. ఆ తరువాత ఎసెన్షియల్ ఆయిల్‌ను తీసేందుకు డిస్టిలేషన్ చేయలి.
- జెరానియం - అవసరాన్నిబట్టి నీటిపారుదల అందించి, కలుపు నివారణ మరియు అవసరమైన మొక్కల సంరక్షణ చర్యలు చేపట్టాలి.
- పుదీనా - పంటను తగిన పరిపక్వదశలో కోతచేపట్టాలి.
- తులసి: నాటుకు **15–20 రోజుల ముందు** నర్సరీలో ఉన్నమొక్కలకు **2% యూరియా ద్రావణం** స్ప్రేచేయడం వల్ల ఆరోగ్యకరమైన మొక్కలు లభిస్తాయి.
- **వాము (Ajwain)** - రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **ధనియాలు (Coriander)**
  - చలికాలం చివరలో విత్తిన ధనియాల పంటకు ఎండల తీవ్రత నుండి రక్షణ కోసం క్రమం తప్పకుండా తేలికపాటి నీటి తడులు ఇవ్వండి.
  - పంట ఏపుగా పెరగడానికి పొలంలో ఉన్న కలుపు మొక్కలను ఎప్పటికప్పుడు తీసివేసి శుభ్రంగా ఉంచండి.
  - రబీ పంట కోత తర్వాత 2-3 రోజులు ఆరబెట్టి, ఆపై నూర్పిడి మరియు శుభ్రం చేసిన విత్తనాలను గన్నీ సంచులలో భద్రపరచండి.
- **మెంతులు (Fenugreek)** - పంట పూత మరియు కాయ దశలో ఉన్నప్పుడు తేలికపాటి నీటి తడులు అందించాలి. పంట శారీరక పక్వదశకు చేరుకున్నప్పుడు కోతను ప్రారంభించాలి. కోత కోసిన తర్వాత, ఆ మొక్కలను పొలంలోనే 2 నుండి 3 రోజుల పాటు ఆరబెట్టాలి.
- **ఆయిల్ పామ్** - పెరిగిన ఆయిల్ పామ్ నేలలో తగిన తేమ ఉండేలా ప్రతిచెట్టుకు రోజుకు సుమారు **160–200** లీటర్ల నీటిని డ్రిప్ లేదా బేసిన్ పద్ధతిలో అందించాలి. మార్చి నెలలో ఉష్ణోగ్రతలు పెరుగుతుండటంతో వేడి గాలులు మరియు తేమ లోపం నుంచి రక్షణ కోసం చెట్టు చుట్టూ మల్చింగ్ చేయాలి లేదా బేసిన్ చుట్టూ మూడు వరుసల జనుము నాటడం మంచిది. జనుము పుష్పించే దశకు వచ్చినప్పుడు కోసి చిన్నముక్కలుగా చేసి మొక్క పాదులో

మల్చింగ్‌గా వేయాలి. మల్చింగ్ వల్ల  నేలలో తేమ నిల్వ ఉండడం, కలుపు మొక్కలు తగ్గడం, నేల ఉష్ణోగ్రత నియంత్రణ మరియు నేల సారవంతం మెరుగుపడుతుంది. ఎండిన ఆకులు, మగపువ్వులు, కొబ్బరి చెక్క, శ్రెడ్డెడ్ ఫైబర్ లేదా ఫ్యాక్టరీల్లో లభించే ఖాళీ ఆయిల్‌పామ్ గెల్లు ఉపయోగించవచ్చు.  పెద్ద తోటల్లో డ్రిప్ ద్వారా  నెలకు ఒకసారి ఎకరాకు సుమారు 5 కిలోల యూరియా, 3 కిలోల డిఏపీ, 5 కిలోల మూరియేట్‌ఆఫ్పొటాష్, 1.2 కిలోల మ్యాగ్నీషియం సల్ఫేట్క మరియు  240 గ్రాముల బోరాక్స్  ఫోర్టిగేషన్ రూపంలో ఇవ్వాలి. లీఫ్వెబ్‌వోర్మ్వంటి పురుగులు పెరిగే అవకాశం ఉంటుంది. నియంత్రణ కోసం Beauveria bassiana @ 5 మి.లీ/లీటర్నీటికి పిచికారీ చేయాలి. ఎక్కువగా కనిపిస్తే తీవ్ర దెబ్బతినే పరిస్థితిలో లాంబ్డా-సైహాలోత్రిన్ లేదా ఇండోక్సాకార్బ్ @ 1 ml/L స్ప్రే చేసి 15 రోజుల తర్వాత మళ్లీ పునరావృతం చేయాలి . రైతులు తోటలో రైనో సెరస్బీటిల్లక్షణాలు (కిరీటంవద్దరంధ్రాలు, చిగుళ్లలో తిన్ననారలు) ఉన్నాయా అని పరిశీలించి, వాటి నియంత్రణ కోసం ఫెరోమోన్ట్రా    ఏర్పాటు చేయాలి. ఆకు తినే పురుగులు లేదా బ్యాగ్‌వోర్మ్దాడి చేసిన ఆకులను తొలగించి నాశనం చేయాలి. తోటలో శుభ్రత పాటిస్తూ చీమలను నియంత్రించడం ద్వారా మీలీబగ్సమస్యను తగ్గించవచ్చు. పురుగుల సంఖ్య తక్కువగా ఉన్నప్పుడు 5% నీమ్సీడ్కర్నెల్ఎక్స్ట్రాక్ట్ (NSKE) పిచికారీ చేయవచ్చు. అలాగే బాసల్స్టెమ్రాట్లక్షణాలు ఉన్నచెట్లను వెంటనే తొలగించి వ్యాధి వ్యాప్తిని నివారించాలి

పూలు

పూల సాగులో ఈ వారపు (19th -25th, మార్చి, 2026) సూచనలు:

అకస్మాత్తుగా వచ్చే ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాల వల్ల ఉష్ణోగ్రత మరియు గాలిలోని తేమలో మార్పులు సంభవిస్తాయి. ఇవి మొక్కల పై తెగుళ్లు మరియు నిర్జీవ ఒత్తిడిని కలిగిస్తాయి. పూల తోటలకు నష్టం కలగకుండా ఉండటానికి ఈ క్రింది సూచనలు పాటించాలి:

- తోటలో నీరు నిల్వ ఉండకుండా తగిన మురుగు నీటి సౌకర్యం కల్పించాలి.
- చామంతి, గులాబీ, బంతి మరియు మల్లెవంటి పంటలలో, వేరుకుళ్లు మరియు వడలు తెగుళ్ళను నివారించడానికి లీటరు నీటికి 1 గ్రాము కార్బండిజమ్ కలిపి  పిచికారీ చేయాలి.
- వాతావరణ మార్పుల వల్ల కలిగే నిర్జీవ ఒత్తిడిని తట్టుకోవడానికి 100 ppm సాలిసిలిక్యాసిడ్ కలిపి పిచికారీ చేయాలి.
- వర్షాల వల్ల పోషకాలు కొట్టుకు పోయి మొక్కలు బలహీనపడకుండా ఉండటానికి, ఉరుములు/వర్షాలు తగ్గిన తర్వాత లీటరు నీటికి 4 గ్రాముల 13-0-45 (పొటాషియంనైట్రేట్) మరియు 5 గ్రాముల సూక్ష్మపోషకాల మిశ్రమాన్ని కలిపి పిచికారీ చేయాలి